

లుంబినిలో గణతంత్ర వేడుకలు

నవతెలంగాణ -మహబూబ్ నగర్

స్థానిక లుంబిని హై స్కూల్ లో భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్ని అత్యంత శోభాయమానంగా నిర్వహించారు. భారతీయ స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో ' లుంబిని ' చిరంజీవులు పట్టణంలో శోభాయమానంగా , అత్యంత ఉత్సాహ భరితంగా ప్రభాత్ ఫెరి నిర్వహించారు. పాఠశాల మైదానంలో జాతీయ పతాకాన్ని డైరెక్టర్ కే. లక్ష్మణ్ గౌడ్, ప్రిన్సిపాల్‌లు శ్వేతా సింఘ్ , మారియంలు ఆవిష్కరించారు. ' లుంబిని ' విద్యార్థుల ఉపన్యాసాలు , సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. లుంబిని ' చిరంజీవులు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన భారత సైనిక నివాళిగా సమర్పించిన " వీర సైనికుడా " నృత్యం జిల్లా అధికారులందర్నీ ప్రేక్షకులందరినీ అలరించి మన్ననలు అందుకొన్నది.

నవతెలంగాణ మహబూబ్‌నగర్ 1 శుక్రవారం 27 జనవరి 2023

నూతన ఎస్పీగా రక్షిత కె మూర్తి


నవతెలంగాణ- వనపర్తి రూరల్



నూతన ఎస్పీగా 2015 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి రక్షిత కె మూర్తి వనపర్తి జిల్లాలకు మూడొ మహిళ ఎస్పీగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎస్పీగా పనిచేసిన కే అపూర్వరావు నల్గొండ జిల్లాకు ఎస్పీగాబదిలీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్ ,వనపర్తి డీఎస్పి ఆనంద్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసచారి, ఇన్స్పెక్టర్లు జగన్, వెంకట్, సిఐలు,ఎస్సైలు, డిపిఓ సిబ్బంది తదితరులు నూతన ఎస్పీకి స్వాగతం పలికారు.

ఊరువాడ గణతంత్ర పండుగ







నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు మహబూబ్‌నగర్ పట్టణంలో నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర జిల్లా కలెక్టర్ వెంకట్రావు జాతీయ జెండాను గురువారం ఎగరవేశారు. ఉదయం 6 గంటల నుండి పట్టణంలో గణతంత్ర దినోత్సవ సంబరాలు కనిపించాయి. విద్యార్థుల ప్రభాత ర్యాలీలు నినాదాలతో పట్టణం దద్దరిల్లింది. యువకులు మోటార్ బైకులపై జాతీయ జెండాలు పెట్టుకొని పట్టణమంతా తిరిగేసారు. వివిధ పాఠశాలల్లో విద్యార్థుల నృత్యాలు ఆటపాటలతో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికపై ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నదని, పేదరిక నిర్మూలనకు జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ,జిల్లా ఎస్పీ. ఆర్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు ,అడిషనల్ ఎస్పీ రాములు, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వతంత్ర సమరయోధులను సన్మానించారు. అంతేకాక వివిధ శాఖలలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను ప్రశంస పత్రాలు అందించారు. అనంతరం ఆయా శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేట్ కార్యాలయాలపై 74వ గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పై ఎస్సై జయప్రకాష్. పశువైద్యశాలపై రఘురాం. ప్రాథమిక సహకార సంఘంపై చైర్మన్ ప్రభాకర్ రెడ్డి. వ్యవసాయ శాఖ కార్యాలయం ప అధికారి ప్రశాంత్ రెడ్డి. గ్రంథాలయ శాఖపై నిర్వాహణాధికారి లాలితమ్మ. మహిళా సమాఖ్య పై ఏపిఎం నాగరాజు. మండల అభివృద్ధి కార్యాలయం పై ఎంపీడీవో కృష్ణారావు. తహసీల్దార్ కార్యాలయం పై శ్రీనివాస్. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కమల వాలియా నాయక్ జడ్పీటీసీ జరుపల కళ్యాణి, రాష్ట్ర గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్ ,మాజీ ఎంపీపీ బి యాదగిరి గౌడ్ నాయకులు హాజరయ్యారు.

మహబూబ్‌నగర్ : మహబూబ్ నగర్ మండలంలోని దీవిటిపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సర్పంచ్ జరీనా బేగం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్ ,డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు హాజీ భాయ్ ఖాదర్, ప్రవీణ్, శ్రీకాంత్, రామాంజనేయులు, వెంకటేష్ యాదగిరి, రాములు, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

హన్వాడ : మండలంలో కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు తహ సీల్దార్ బక్క శ్రీనివాసులు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ధనుంజయ గౌడ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై రవి నాయక్, అన్ని గ్రామపంచాయతీలో జాతీయ జెండాను అధికారులు ,సర్పంచులు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాజు నాయక్, సర్పంచ్ వసంత శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు భారత రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ బాటలో ప్రతి విద్యార్థి పై నుంచి ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు . కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయసింహారెడ్డి ,విజయ్ సింహ రెడ్డి ,విద్యా కమిటీ చైర్మన్ బాలయ్య ,వాసు ఎంపీటీసీ లక్ష్మమ్మ అంజలి రెడ్డి ,నాయకులు సుదర్శన్ రెడ్డి,యువకులు పాల్గొన్నారు.

జాతీయ జెండా ఎగరకపోవడంతో సూపర్వైజర్ కు ఫిర్యాదు

మహమ్మదాబాద్: మండల కేంద్రంలోని మూడు అంగన్వాడీ కేంద్రాలలో జాతీయ జెండా ఎగరకపోవడంతో పలువురు శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ కు ఫిర్యాదు చేశారు. సూపర్వైజర్ "మల్లమ్మ "వివరణ కోరగా: ప్రతి సెంట్రల్ ర పై జాతీయ ఎగరవేయని వారి పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని వారిపై శాఖపరమైన చర్య తీసుకుంటామన్నారు.

జడ్చర్ల: 74వ గణతంత్ర వేడుకలను జడ్చర్ల పట్టణంతోపాటు మండలంలో ఘనంగా నిర్వహించారు. గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీలోని గాంధీ విగ్రహం సమీపంలో ఉదయం ఏడు గంటల పది నిమిషాలకు చైర్ పర్సన్ లక్ష్మీ రవీందర్ జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ మహమూద్ షేక్ తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో లక్ష్మీనారాయణ జెండాలను ఆవిష్కరించారు. బాదేపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య ఎన్సిసి విద్యార్థులతో ఎంఈఓ మంజులతో కలిసి గౌరవ వందనం స్వీకరించారు.

ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో : మండల ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో ఫోటో భవన్ దగ్గర సంఘం అధ్యక్షుడు శ్రీధర్ ఆధ్వర్యంలో సభ్యులు జెండా ఆవిష్కరించారు.

పెయింటర్స్ ఆధ్వర్యంలో: పట్టణంలోని ఆర్ట్స్ అండ్ పెయింటర్స్ ఆధ్వర్యంలో 74వ గణతంత్ర వేడుకలను గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక రామ్మోహన్ వార్డు కౌన్సిలర్లు ,బీఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి హాత్‌సే హాత్ జోడోయాత్ర కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. గాంధీ సిద్ధాంతాలు. భారత్జోడోయాత్ర స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టీపీసీసీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాత్సే హాత్ జోడో కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, డీసీసీ మాజీ అధ్యక్షుడు ముత్యాల ప్రకాశ్, సీనియర్ నేతలు శ్రీనివాసాచారి, ఖాజా మహేక్ , చంద్రకుమార్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబా, నాయకులు అన్వర్ పాషా, సిరాజ్ ఖాద్రీ, అజ్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలతో పాట వివిధ రాజకీయ పార్టీల కార్యాలయ ఎదుట గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాలను ఎగరవేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ రాజీవ్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీడీవో సాయి లక్ష్మి ,వ్యవసాయ కార్యాలయం ఎదుట వ్యవసాయ అధికారి సిద్ధార్థ పోలీస్ స్టేషన్ కార్యాలయం ఎస్సై రామ్ లాల్ నాయక్, పిఎసిఎస్ కార్యాలయం ఎదుట చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ కార్యాలయంట డాక్టర్ మణి ప్రియ జాతీయ జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శశిరేఖ బాలు, ఎంపీపీ కాంతమ్మ బాలస్వామి, మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, స్థానిక సర్పంచి రాధిక వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, అల్వాల్ రెడ్డి అన్ని గ్రామాలలోని సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాసంఘ నాయకులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : దేశ ప్రజలకు హక్కులను ప్రసాదించిన పర్వదినం అని తెలంగాణ ఉద్యమ నేత, ప్రముఖ సామాజికవేత్త, బీఆర్ఎస్ నాయకుడు హనీఫ్ అహ్మద్ కొనియాడారు. గురువారం 74 వ గణతంత్ర దినోత్సవాన్ని కమలా నెహ్రూ కాలనీలో విద్యార్థి నాయకుడు ఆమెర్ సోహెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ఖలీల్, బీఆర్ఎస్ నాయకుడు ఎక్బాల్, న్యాయవాది హాజీ సలీం, వాహెద్ తాజ్, సయ్యద్ సికందర్, సయ్యద్ మసూద్, జహంగీర్, సయ్యద్ నూర్ ఉల్ హుస్సేన్ హసనుద్దీన్, రియాజ్ ఉల్ హుస్సేన్, జాయెద్ ఉల్లా, తాబెర్, ముఫాసిత్, హసీబ్ అఫాన్, సోహిబ్, దేవేందర్, ఆనంద్, లక్ష్మయ్య, మహిళలు జ్యోతి, అర్పియా, రాములమ్మ, వెంకటమ్మ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద 74వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజాపూర్ రక్షకభట నిలయం ఆవరణలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎస్ఐ వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు.తహసీల్దార్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని ఎమ్మార్వో రాంబాయి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మరియు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బీజేపీ పార్టీ కార్యాలయం వద్ద 74వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: మండల వ్యాప్తంగా 74వ గణతంత్ర దినోత్సవ మండల కేంద్రంలోని తహసీల్దార్ ఆఫీస్ పై తహసీల్దార్ ఆంజనేయులు, పోలీస్ స్టేషన్ పై ఎస్ఐ సైదయ్య, మండల వ్యవసాయ కార్యాలయం పై ఏఈఓ లు జాతీయ జెండా ఎగరవేశారు. మండల పరిధిలోని నంచర్ల, గాధిర్యాల్, మంగంపేట్, జూలపల్లి,దేశయిపల్లి, చౌదర్పల్లి ఆయా గ్రామాలలో పాఠశాలల్లో,ప్రభుత్వ కార్యాలయాలపై గ్రామ సర్పంచులు అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో న్యూ బ్రిలియంట్ స్కూల్,ఏటీఆర్ పాఠశాలలో, ద పల్లవి స్కూల్ లో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.



























పాఠశాలకు సర్పంచ్ బచ్చిరెడ్డి మైక్ సెట్ అందజేత

నవతెలంగాణ- రాజాపూర్

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజాపూర్ గ్రామ సర్పంచ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కప్పెరి బచ్చిరెడ్డి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆనంద్ కుమార్, సర్పంచ్ బచ్చిరెడ్డి గురువారం మైక్ సెట్‌ను అందజేశారు.అడగగానే స్పందించిన సర్పంచ్ బచ్చిరెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్ తో పాటు ఉపాధ్యాయ బృందం ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

'మతోన్మాదుల దాడులను ఐక్యంగా తిప్పికొడదాం '

నవతెలంగాణ - మహబూబ్ నగర్



ఈ దేశంలో ఇటు రాష్ట్రంలో భావ ప్రకటన స్వేచ్ఛపై హిందూ మతోన్మాదుల దాడులను ఐక్యంగా తిప్పికొడదామని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు అన్నారు. గురువారం జేఏసీ ఆధ్వర్యంలో సీఐటీయూ కార్యాలయంలో రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ పై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా టిపిఎస్ కె వి. కురుమూర్తి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు సీపీఐ(ఎం) ఏ.రాములు,సీపీఐఎంఎల్ ప్రజా పంథా సిహెచ్ రాంచందర్, ప్రజాసంఘాలు సామాజిక సంఘాల నాయకులు సీఐటీయూ కిల్లె గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి, బొల్లె చంద్రకాంత్, పాలమూరు అధ్యయన వేదిక రాఘవాచారి, తిమ్మప్ప, వెంకటేష్, టిఎఫ్‌టియు ఎమ్మెస్ ఖలీల్, ఎంఆర్ఎఫ్ జేఏసీ హనీఫ్ అహమ్మద్ పెన్షనర్ల అసోసియేషన్ కే. రామదాస ఏఐకెఎస్ అల్వాల్ రెడ్డి, జె యం ఐ వి కంచిమి లక్ష్మణ్,దూమర్ల నిరంజన్ వ్యవసాయ కార్మిక సంఘం రాజ్ కుమార్, టీపీఎఫ్ బుచ్చారెడ్డి, నాగభూషణ్, చైతన్య మహిళా సంఘం శ్రీదేవి, ఐద్వా వి.పద్మ,ఎన్‌పిఆర్‌డి రామకృష్ణ మధుబాబు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఎం వెంకటేష్ గౌడ్ సామాజిక కార్యకర్త నరసింహ పాల్గొని దళితులు గిరిజనులు మైనార్టీలు బలహీన కులాలు మహిళలు పై నిత్యం ఎక్కడో ఒకచోట హిందుత్వ మూకలు మతోన్మాదులు దాడులకు పాల్పడుతున్న ఘటనలను ఖండించారు.

' ముదిరాజ్‌కమ్యూనిటీ భవనంకు ఐదేకరాలు కేటాయించాలి'

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ముదిరాజ్ తెలుగు కులస్తుల కోసం ఐదు ఎకరాలలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలని ముదిరాజ్ తెలుగు సంఘం మేధావి పాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ అన్నారు.గురువారం తెలకపల్లి మండల కేంద్రంలోని యోగా భవనంలో సహకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు సంఘ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముదిరాజులు చైతన్యం లేకుండా ఆర్థికంగా బలోపేతం కాజాలరని ఆయన అన్నారు. తెలుగు భాష తెలుగు ప్రాంతం తెలుగు గడ్డ వీటి ఆధారంగా తెలుగు కులము ప్రాచుర్యత పొందిందన్నారు.ఈ ప్రాంతంలో ఆర్థికంగా ఎదగడానికి ముదిరాజ్ తెలుగు కులస్తులకు ఏకైక మార్గం చెరువులు రిజర్వాయర్లు ప్రాజెక్టులు నదులేనన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న 6,500 చిన్న పెద్ద చెరువులలో డెడ్ స్టోరేజ్ ప్రకటించి సంవత్సర కాలం నీళ్ల నిలువ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మరో డిగ్రీ కళాశాల తెలుగు పండితులు సందు, యాదగిరి, సత్యం, సహదేవుడు, నిరంజన్, జంగయ్య పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారిగా యాదయ్య

నవ తెలంగాణ మహబూబ్ నగర్



నూతనంగా మహబూబ్ నగర్ జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్యని వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం- తెలంగాణ జిల్లా పక్షాన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్, కార్యదర్శి రాజవర్ధన్ రెడ్డి, కార్యదర్శి రమేష్ బాబు, సహకార దర్శి వేణుగోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోటూరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నిరంజన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పడేన్న, రామేశ్వరయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమ్లా నాయక్, కార్యదర్శి రామ్ కళ్యాణ్ జి పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీగా నరసింహ

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీగా కె. నరసింహ బాధ్యతలు గురువారం చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతు ఉమ్మడి జిల్లా మహబూబ్ నగర్ నందు చేసిన అనుభవం ఉందన్నారు. మరింత లోతుగా వెళ్లి ప్రజలకు సేవలు అందిస్తానని తెలిపారు.

యువకులు స్వశక్తితో ఎదగాలి : అనిరుధ్ రెడ్డి

నవతెలంగాణ- రాజాపూర్

యువకులు స్వశక్తితో ఎదుగుతూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం రంగారెడ్డి గూడ గ్రామ జాతీయ రహదారి పక్కల గల చాయ్ క్లబ్ షాప్ ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణయ్య , ఎంపీటీసీ శ్రీను నాయక్, శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రంగారెడ్డిగూడ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



రాజాపూర్ : రాజాపూర్ మండలంలో తిర్మలా పూర్ గ్రామపంచాయతీకి చెందిన బుద్దుల నర్సింలు(85) అనారోగ్యంతో మరణించారు.మృతుడికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి సంతాపం తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, మండల నాయకులు యాదగిరి, వార్డు సభ్యులు కావలి శ్రీను, హనుమసానిపల్లి యాదయ్య, నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో బ్యాగరి నర్సింలు కూతురు పూజ పెండ్లికి 10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, మండల నాయకులు యాదగిరి వార్డు సభ్యులు నర్సింలు, కురుమయ్య, హన్మంతు, శ్రీనివాసులు, శేఖర్, మహేష్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రజిని జగన్‌నాయక్‌కు ఘన సన్మానం



బాలానగర్ : ఉమ్మడి బాలానగర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నేనావత్ రజిని జగన్ నాయక్‌ని గురువారం రాజాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతన్నల అభివృద్ధి కోసం వారి సౌకర్యాల కోసం కృషి చేయాలని శ్రీశైలం యాదవ్, పలువురు ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కేంద్రంలో కలెక్టర్ వెంకట్రావును మార్కెట్ కమిటీ చైర్మన్ దంపతులు మర్యాదపూర్వకంగా కూతురుతో కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు.

14 నియోజకవర్గాల్లో విజయం సాధిస్తాం

- ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ తెలంగాణ సంజీవ్ ముదిరాజ్

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని తిరిగి గెలిపించడం ద్వారా పడిపోయిన జెండాను నిలబెడతాం.ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మకు 14 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ఆమె రుణం తీర్చుకుంటాం. అత్యంత ఓటు బ్యాంకు కలిగిన బీసీల ఐక్యత ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవు తుందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ సంజీవ్ ముదిరాజ్ అన్నారు. గురువారం ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



నవతెలంగాణ : కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవ దానికి మీరు అనుసరిస్తున్న వ్యూహం ఏమిటి ?

సంజీవ్ : తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి ఈ రాష్ట్ర ప్రజలు రుణపడి ఉంటారు. అధికారానికి దూరమైన సరే యువకుల ప్రాణాలు నిలబెట్టాలని ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారు. రాష్ట్రం వచ్చిన తర్వాత తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు రెండుసార్లు అవకాశమిచ్చారు. ఇచ్చిన హామీలు ఏమాత్రం నెరవేరకపోవడంతోనే ఇప్పుడు రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. ప్రజలకు టీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడతాం.టీఆర్ఎస్ నాయకుల వైఫల్యాలు కాంగ్రెస్ విజయానికి సోపానాలుగా మలుచుకుంటాం.

నవతెలంగాణ : ఈ జిల్లాలో రాహుల్ పాదయాత్ర పట్ల ప్రజల స్పందన ఎలా ఉంది ?

సంజీవ్ : రాహుల్ పాదయాత్ర ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ శ్రేణులకు భరోసా కలిగింది. రాహుల్ గాంధీ చేపట్టిన జూడో పాదయాత్ర ద్వారా గ్రామాలల్లో రాహుల్ గాంధీ దగ్గరుండి సమస్యలను పరిశీలించారు. ఈనెల 30న కాశ్మీర్లో పాదయాత్ర ముగియనుంది. పాదయాత్ర తర్వాత ఈ దేశ ప్రజలకు బీజేపీపై భ్రమలు తొలిగాయి. మతమౌఢ్యాలు కుల చిచ్చు లేపుతున్న బీజేపీని ఇంటికి పంపేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారు.. ముఖ్యంగా అసంఘటిత రంగ కార్మికులు చిన్నచిన్న వ్యాపారులు 10 తరగతి కుటుంబాల జీవన స్థితిగతులను బాగా పరిశీలించారు. వీరి సమస్యలను దగ్గరుండి పరిశీలి ంచడానికి రాహుల్ గాంధీ పాదయాత్ర మొదలుపెట్టారు. పాదయాత్రకు దేశ వ్యాప్తంగా భారీ స్పందన వస్తోంది.

నవతెలంగాణ : వచ్చే ఎన్నికల్లో ప్రజలకు మీరిచ్చే భరోసా ఏమిటి ?

సంజీవ్ : దేశ రాష్ట్ర రాజకీయాలలో భారీ మార్పులు రాబోతున్నాయి. అతి విలువైనదిగా మారిన విద్య వైద్యాన్ని కేంద్ర రాష్ట్ర పాలకులు అందుబాటులోకి తేలేకపోయారు. రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా విద్య వైద్య రంగానికి పెద్దపీటవేయాలని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్య వైద్యానికి అత్యధిక నిధులు కేటాయిస్తామన్నారు.నిరుద్యోగం ప్రబలకుండా వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ముఖ్యంగా చిరు వ్యాపారులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు.

నవతెలంగాణ : ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడంలో కాంగ్రెస్ నాయకుల పాత్ర ఏమిటి ?

సంజీవ్ : ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడంలో ఈ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ప్రముఖ పాత్ర పోషించారు. నాలుగు సంవత్సరాలు పాటు మేము సొంత పనులు వదులుకొని తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించాం. ముఖ్యంగా హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ సాధించడంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. తెలంగాణ రాష్ట్రం ఇవ్వడంలో సోనియాగాంధి సాహసోపేత నిర్ణయం తీసుకున్నది. ఈసారి ఎన్నికలలో సోనియాగాంధీ సాంబశివపేట నిర్ణయాన్ని ప్రజలకు చెప్పి కాంగ్రెస్ పార్టీని ప్రజలకు దగ్గరగా తీసుకెళ్తాం. 90 శాతం ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజ్యాధికారం వచ్చేలా పోరాడుదాం.

నవతెలంగాణ : ఎన్నికలలో డబ్బు ప్రాధాన్యత పెరిగింది కదా మీరు ఎలా తట్టుకోగలరు ?

సంజీవ్ : నిజమే ఎన్నికలలో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసి ఓటరులను ప్రలోభాలకు గురి చేస్తున్నారు. అయితే ప్రభుత్వ వైఫల్యాల ముందు డబ్బులు ఏమాత్రం పనిచేయవని నమ్మకం మాకున్నది. ఓటర్లు తెలివైన వారు. ఈ దేశంలో అనేక పథకాలను అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ వదిలిపెట్టారు.100శాతం వచ్చే ఎన్నికల్లో గెలిచి తీరుతాం.

నవతెలంగాణ : బీసీలను సైన్యం లేని రాజులనే విమర్శలు ఉన్నాయి కదా మీరేమంటారు ?

సంజీవ్ : 90 శాతం పైగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లే మాకు పట్టుకొమ్మలు. సైన్యం యుద్ధంలో చేరితే విజయం కాంగ్రెస్ పార్టీదే.ఎవరు ఎన్ని కుయుక్తులు చేసిన కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుంది.

నవతెలంగాణ : మీరు ప్రజల ఇచ్చే సలహాలు సూచనలు ఏమిటి ?

సంజీవ్ : ఓటరు మహాశయులు మహా విజ్ఞాన వంతులు. కాంగ్రెస్ పార్టీని ఒకసారి గెలిపించి చూడండి. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి మీ అండదండలు అవసరం. ఓటరు మహాసేన డబ్బులు ఇస్తే పొంగిపోరు. ఇవ్వకపోతే కుంగిపోరు. సరైన సమయంలో సరైన వ్యక్తికి ఓటు వేయడం ఈ జిల్లా ప్రజలకు వెన్నతో పెట్టిన విద్య. వచ్చే ఎమ్మెల్యే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇది గెలిపించి మరింత అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నాం.



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండావిష్కరణ

వనపర్తి : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని అందరి కోసమే రాజ్యాంగం రచించారని మంతి చెప్పారు. ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికీ భారత రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు అందించారన్నారు. విద్యా వైద్యం జాతీయ రహదారులు వ్యవసాయం ఆహార ఉత్పత్తుల్లో రాష్ట్రం సాధించిన ఫలితాలనే దేశమంతటా అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అలాగే గాంధీచౌక్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి, దేవరకద్ర ఎం.ఎల్. ఎ. ఆల వెంకటేశ్వర రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తకోట : దళిత జర్నలిస్టుల ఫోరమ్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం కొత్తకోటలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. దళిత జర్నలిస్టుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు ధనుష్, జెడ్పీ వైస్ చైర్మన్‌వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, సీడీసీచైర్మన్ చెన్నకేశవరెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, తహసీల్దార్ బాల్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీపాద, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి, దళిత జర్నలిస్టుల ఫోరమ్ కమిటీ సభ్యులు రమేష్, మురళీ, ఈశ్వర్,గోవర్ధన్, కౌన్సిలర్లు పద్మ అయ్యన్న, రామ్మోహన్‌రెడ్డి, తిరుపతి, పంఖ రాములు, రవీందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మిషేక్, అద్వానీ శ్రీను, వసీం, వహీద్, నాయకులు సుభాష్,వెంకటేశ్వర్ రెడ్డి,బాబు రెడ్డి,శ్రీనుజి, వినోద్ పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

HAPPY REPUBLIC DAY

నవతెలంగాణ వనపర్తి : ప్రగతి పథంలో వనపర్తి జిల్లా ముందుకు పోతున్నదని వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వనపర్తిలో గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అపూర్వరావుతో కలిసి జిల్లా కలెక్టర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, జిల్లా కలెక్టర్‌చే పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగించారు. గణతంత్ర దినోత్సవం భారతీయులందరికీ జాతీయ పండుగ అని, స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో మహనీయులను, త్యాగమూర్తులను, రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకోవడం మన కర్తవ్యమని, వారి అసమాన త్యాగాల ఫలితంగానే నేడు మనం ఈ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. మంత్రివర్యులు, జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులు, జిల్లా న్యాయమూర్తులకు, స్వాతంత్ర్య సమరయోధులు, అధికారులు,మిత్రులు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ప్రగతి వైపు పయనిస్తూ సంక్షేమ కార్యక్రమాల అమ లులో ఉన్నతంగా నిలుస్తూ దేశానికే ఆదర్శంగా ఉన్నామని జిల్లాలో చేపట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.జిల్లా కేంద్ర ప్రధాన ఆసుపత్రిలో కొత్తగా రూ.17 కోట్లతో180 పడకలతో గర్భిణీ,ప్రసవానంతర వైద్య సేవలు, పుట్టిన పిల్లల సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 19,జనవరి 2023 నుంచి ప్రారంభమై 14,జూన్ 2023వరకు (దాదాపు 5 నెలలు) కొనసాగుతుందన్నారు. క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ అయిన వ్యాధిగ్రస్తులకు మన జిల్లాలో కిమో థెరపీ డే కేర్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ఇప్పటివరకూ రూ.13 కోట్ల 50 లక్షలతో దాదాపు 7వేల మందికి లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. రైతుబంధు కింద జిల్లాలో ఈయాసంగిలో ఇప్పటివరకు లక్ష 61 వేల మంది రైతులకు దాదాపు రూ.169 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమచేసినట్లు వివరించారు. రైతు బీమా పథకం కింద అర్హత గల ప్రతి రైతుకు రూ. 5 లక్షల చొప్పున జిల్లాలో ఈసంవత్సరం 187మంది రైతులు మరణించగా వారి వారసులకు మొత్తం రూ. 9 కోట్ల 35 లక్షల చెల్లించినట్లు తెలిపారు. జిల్లాలో రూ30 కోట్ల వ్యయంతో 61వేల 100 మెట్రిక్ టన్నులసామర్థ్యంతో 11 వ్యవసాయ మార్కెట్ గోదాంల నిర్మాణం నాబార్డ్ పథకం కింద చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. ములుగు, జీడిమెట్ల, అంకాపూర్, ముల్కనూర్ సహకార సంస్థలకు మరియు 845 మంది రైతులను ఆయిల్ పామ్ సాగు పై అవగాహన నిమిత్తం అశ్వరావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విహారయాత్రకు తీసుకెళ్ళడం జరిగిందని పేర్కొన్నారు. యాదవుల ఆర్థికాభివృద్ధికి గొర్రెల పంపిణీ కార్యక్రమం కింద జిల్లాలో ఇప్పటివరకు 13,890 గొర్రెల యూ నిట్లు రూ. 2 లక్షల 91 వేల 270 గొర్రెలు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ గారి ధరణి లాగిన్ లో ఇప్పటి వరకు పరిష్కరించబడని వివిధ రకాల భూసమస్యలను ఇప్పటివరకు 21వేల 132 దరఖాస్తులు రాగా అందులో 20వేల 516 దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక సహాయ పథకం కింద 292 మంది లబ్దిదారులకు 3 కోట్ల 28 లక్షల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.జిల్లా ప్రజాపరిషత్ వనపర్తి పరిధిలో 244 అభివృద్ధి పనులకు 7 కోట్ల 2 లక్షల 97 వేలు మంజూరు కాగా ఇప్పటివరకు 162 పనులను4 కోట్ల 5 లక్షల 60 వేల రూపాయలతో పూర్తిచే యడం జరిగినది. మిగత పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఎస్పీ కార్యాల య భవన సముదాయ నిర్మాణం నిమిత్తం రూ 38 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పనులు చివరిదశలో ఉన్నాయి. మిగిలిన పనులు త్వరితగతిన పూర్తిచేసి వినియోగములోకి తేవడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాను అన్ని రంగాలలో ముందుంచడానికి జిల్లా యంత్రాంగం కృషి చేయాలని కోరారు. జిల్లా ప్రగతిలో పాలు పంచుకుంటున్న గౌరవ మంత్రివర్యులకు,ఇతర ప్రజాప్రతినిధులు ,న్యాయ మూర్తులకు, పోలీస్ యంత్రాంగానికి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతిని ధులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న బాల, బాలికలకు ఆశీస్సులు, అధికారులు, ప్రజా ప్రతినిధులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారులు అలరించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన అధికారులకు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేసారు. కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఆదనపు కలెక్టర్ వేణు గోపాల్, జిల్లా ఎస్.పీ. అపూర్వరావు, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ షాకిర్ హుస్సేన్, ఆర్.డి. ఓ. పద్మావతి, మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ :వనపర్తి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్‌యాదవ్, పట్టణ అధ్యక్షులు చీరచందం,మాజీ పట్టణ అధ్యక్షులు డీ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో దాదాపుగా 140 కోట్ల జనాభా దాటిందని స్వతంత్రానికి ముందు కేవలం 30 కోట్ల జనాభా ఉండేదన్నారు. ప్రజలు సరైన నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయ కులకు కార్యకర్తలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కేంద్రంలోని టీఆర్ఎస్ భవన్‌లో టీఆర్ఎస్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు రమేష్‌గౌడ్ జెండాను ఆవిష్కరించారు. కౌన్సిలర్ వాకిటి శ్రీధర్ గంధం పరంజ్యోతి నందిమల్ల శ్యామ్ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు కమ్మర్ మియా , మైనార్టీ పట్టణ అధ్యక్షుడు అనిస్, కోట్ల రవి, కదిరి రాములు , కౌన్సిలర్ బ్రహ్మం , మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, నాయకులు రామ్‌రెడ్డి, దివాకర్ ,బాబా , వెంకటేష్ , మన్నెంకొండ, రోహిత్ , భాను ప్రకాష్, ఇర్షద్ పాల్గొన్నారు.

కొత్తకోట : కొత్తకోట ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,కళాశాలలు, కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కొత్తకోటలో జరిగిన వేడుకలకు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై





వనపర్తిలో..

కొత్తకోటమండల ప్రజా పరిషత్,మండల మహిళ సమైక్య, తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, డీసీసీబీ డైరెక్టర్ కొట్టం వంశిధర్ రెడ్డి, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, తహసీల్దార్ బాల్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీపాద, వ్యవసాయఅధికారి మున్నా, ఏపీఎం శ్రీనివాసులు, ఏపీఓ రాములు, రైతు సంఘం అధ్యక్షుడు కొండారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : పెబ్బేరు పురపాలక కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో గణతంత్ర వేడుకలను జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై రామస్వామి, పురపాలక కార్యాలయంలో కమిషనర్ జాన్ కృపాకర్, ఎంపీడీవో ఆఫీసులో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ విజయసింహ, ప్రెస్‌క్లబ్ లో ఉపాధ్యక్షులు బాలవర్ధన్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో చంద్రమౌళి, లైబ్రరీలో జ్యోతి తో పాటు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల్లో గ్రామాల్లోని గ్రామపంచాయతీల వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. పురపాలక చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, జెడ్పీటీసీ వెంకటేష్, ఎంపీపీ శైలజ కురుమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు గౌని కోదండరామిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్, సువర్ణ వెంకట్రాములు, గోపిబాబు, రామకృష్ణ,ఎల్ల స్వామి,చిన్న ఎల్లారెడ్డి,అశ్విని సత్యనారాయణ, పద్మవేణి యాదవ్, మేకల సుమతి ఎల్లయ్య యాదవ్, మరియు కో-ఆప్షన్ సభ్యులు శ్రీదేవి, ఫరీదా బేగం, ముత్తు, ఐజాక్, మార్కెట్ మాజీ చైర్మన్ శ్యామల మన్యం గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలు ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణ, పరిసర గ్రామాలలో ఆయా అధికారులు బాధ్యులు జెండా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం దగ్గర చైర్మన్ రమేష్ జెండా ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సింధుజ జెండా ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వపాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు జెండావిష్కరణ చేశారు. సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పుట్ట మహేష్‌గౌడ్, ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుగంధ రత్నంకు ఉత్తమ సేవకులుగా ఎంపికైనందుకు పట్టణ, గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

అమరచింత: మున్సిపాలిటీ కేంద్రంలో పురపాలక కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ జెండా ఎగురవేశారు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ చాంద్ పాషా, పోలీస్ స్టేషన్లో ఎస్సై శివ నాగేశ్వరరావు నాయుడు, అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో పనులు నిర్వహిస్తున్న పురపాలక సంఘం మేనేజర్ కృష్ణయ్యకు, సిబ్బంది ఎం ప్రభాకర్, హరికృష్ణ, ఆలీ పాషా లకు ఉత్తమ వర్కర్లుగా అవార్డును వనపర్తి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని కమిషనర్ మహమ్మద్‌ఖాజా తెలిపారు.అమరచింతలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పీసీసీ సభ్యులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి కేనాగరాజ్ గౌడ్ లు కలిసి రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపి, కమిషనర్ మహమ్మద్ కాజా, కౌన్సిల్ సభ్యులు, ఆయా శాఖల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, మండల అధ్యక్షులు జుబేర్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, మాజీ ఎంపిటిసి మహంకాళి విష్ణు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్యామ్, మండల ఉపాధ్యక్షులు ప్రకాశం, బిసి సెల్ మండల అధ్యక్షులు విష్ణు, కేజీ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం..

అమరచింత జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో దేశాయి ప్రకాష్‌రెడ్డి జన్మదిన సందర్భంగా క్రీడా పోటీల నిర్వహిం చారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బలరాముడు, విజయ ప్రకాష్, కరుణాకర్ ,బాలస్వామి, పి ఆర్ సి స్వామి, ఉపాధ్యాయినీలు వైడూర్యమ్మ, శారదమ్మ ,హసీనా, రమేష్ , బిటి కిరణ్ వీరితో పాటు పలువురు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండలకేంద్రంతో పాటు గ్రామపంచాయతీలో ప్రభుత్వ పాఠశాలలో అంగన్‌వాడీ సెంటర్లో వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎంపీడీవో కథలప్ప, ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర డాక్టర్ వంశీకృష్ణ, వ్యవసాయ కార్యాలయం దగ్గర ఏవో డాకేశ్వర్ గౌడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర ప్రిన్సిపాల్ రాంరెడ్డి పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్సై రామన్ గౌడ్ మండల మహిళా సమైక్య కార్యాలయం దగ్గర ఏటీఎం రాజశేఖర్ రెడ్డి ఆయా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండా ఎగరవేసి మిఠాయిలు పంపిణీ చేశారు విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. వనపర్తిలో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కలెక్టర్ అశ్విన్ భాష చేతుల మీదుగా జిల్లా ఉత్తమ వ్యవసాయ శాఖ అవార్డు డా కేశ్వర్‌గౌడ్ అందుకున్నారు కార్యక్రమంలో కమలేశ్వరరావు డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీకాంత్ పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ అధికారులు సర్పంచులు ఆర్ మౌలాలి విజయ్ కుమార్ రఘునాథ్ రెడ్డి రవీందర్ రెడ్డి నారాయణ కవిత పద్మ మానస అరుణ తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో..



అమరచింతలో



ఆత్మకూరులో..



పెబ్బేరులో..



వీపనగండ్లలో..



వనపర్తి రూరల్..

హామీలను అమలు చేయాలి : ఎండీ జబ్బార్



నవతెలంగాణ - వనపర్తి

తెలంగాణ రైతు సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 26 జనవరి రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత రైతు సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, అంబేద్కర్ చౌరస్తా నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ట్రాక్టర్స్, వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండీ జబ్బార్ మాట్లాడుతూ రైతుల పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను ఉపసంహరించుకొని, రైతుల సమక్షంలో రాతపూర్వకంగా ఇతర డిమాండ్లు పరిష్కరిస్తామన్న హామీ అమలు చేయడం లేదనీ తెలిపారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించే చట్టం చేయాలన్నారు. దీనికోసం రైతు సంఘాల ప్రతినిధులతో కూడిన కమిటీని నియమించాలన్నారు.సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి మాట్లాడుతూ 60 సంవత్సరాలు దాటిన సన్నా,చిన్న, మధ్యతరగతి రైతు లకు రూ. 5000 ల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బాల్య నాయక్, మహిళాసంఘం నాయకురాలు సాయిలీల, కెవిపిఎస్ జిల్లా నాయ కులు వెంకట రాములు, పట్నం సంఘం నాయకులు గోపాలకృష్ణ, నాయ కులు వెంకటేష్, ఎం కృష్ణయ్య, భాస్కర్, డీ కురుమయ్య, మదన్, మధు, బాల గౌడ్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు చూయించాలి : ఆర్యన్ రమేష్



అమరచింత : అర్హులందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు చూపించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్యన్ రమేష్ అన్నారు. గురువారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని దుంపాయి కుంటలో లబ్దారుల చేపట్టిన గుడిసెల పోరాటంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గుడిసెల పోరాటం 150 రోజులు దాటిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తిన ట్లుగా వ్యవహరించడం సరైంది కాదని అ న్నారు. లబ్ధిదారులు గుడిసెలు వేసుకొని చలికి వణుకుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని, ఇళ్ల లబ్ధిదారులకు హద్దులు చూయించాలన్నారు. స్థలం ఉండి ఇండ్లు నిర్మించుకోలేని నిరుపేదలకు ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్ర మంలో మహిళా సంఘం నాయకురాలు అనంతమ్మ సీపీఎం నాయకులు, గుడిసెలు వేసుకున్న లబ్ధిదారులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

కొత్తకోట : కొత్తకోట పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన జే ప్రభుదాసు (55) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెఎస్ఆర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు బాధిత కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. అనంతరం అంత్యక్రియల (శవ పేటిక) నిమిత్తం రెండు వేల ఐదు వందలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో జెఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు జే. సతీష్‌రాజు, జే మహిమ రాజు, ఎన్.ప్రదీప్ కుమార్, ఎస్. బాబు, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు స్టార్టర్ల పంపిణీ

నవ తెలంగాణ - కొత్తకోట



స్థానిక సింగిల్ విండో ఆధ్వర్యంలో రైతులకు అతి తక్కువ ధరకు స్టార్టర్ (మస్కట్) లను అందజేస్తున్నామని డీసీసీబీ డైరెక్టర్ కొట్టం వంశిధర్‌రెడ్డి అన్నారు.గురువారం కొత్తకోట సింగిల్ విండో కార్యాలయంలో రైతులకు స్టార్టర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్టార్టర్‌లు ఆటోమేటిక్ లేకుండానే నేరుగా పనిచేస్తుందని తెలిపారు. విద్యుత్‌లో ఏదైనా సమస్యలు ఉన్నా ఆటోమేటిక్‌గా ఆఫ్ అవుతుందని పేర్కొన్నారు. దీనిని కావాల్సిన రైతులు రూ.1850లు సొసైటీలో చెల్లించి స్టార్టర్లు తీసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బాబు రెడ్డి, సీఈఓ బాలరాజు, డైరెక్టర్లు బాలకృష్ణ రెడ్డి, దారమోని నాగరాజు, చాపల భాస్కర్, గుంత సురేష్ పాల్గొన్నారు.

బాలికలను ఎదగనిద్దాం

నవతెలంగాణ - పెబ్బేరు

బాలికలను అన్ని రంగాల్లో ఎదగనిద్దాం అని కొత్తసూగూరు సర్పంచ్ జూదం వెంకటేష్ అన్నారు. కూతురు జూదం నిఖిత జన్మదిన సందర్భంగా గురువారం (25-01-2023) నుంచి కొత్తసూగూరు గ్రామంలో ఆడపిల్ల పుట్టే ప్రతి కుటుంబానికి తల్లి, బిడ్డ ఆరోగ్య, పౌష్టి కాహారం అవసరాలకు ఈ చిరుకానుకగా రూ.2016/- సర్పంచ్ కానుక ద్వారా అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఆడపిల్ల పుట్టిందని ఎవరు కూడా అధైర్యాపడకుండా మా ఇంటికి మహాలక్ష్మి వచ్చిందనే భావన ప్రజల అందరిలో రావాలని అభిప్రాయపడ్డారు. ఆడపిల్లలు సైతం మగవారితో సమానంగా అన్ని రంగాలలో ఆడవారు రాణిస్తున్నారని వివరించారు. ప్రతి కుటుంబం ఆడపిల్లలకు వెన్నంటి ఉంటూ ప్రోత్సాహన్ని ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సర్పంచ్ కానుక గురువారం నుంచే ఆడపిల్ల పుట్టిన ప్రతి ఒక్కరికీ ఈ చిరు కానుక అందిస్తామని సర్పంచ్ తెలిపారు.

విద్యార్థులకు టై ,బెల్టులు పంపిణీ

వీపనగండ్ల : మండలంలోని సంపత్‌రావుపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లోగోతో ఉన్న టై ,బెల్టులను సర్పంచ్ రామేశ్వరరావు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నారాయణ విద్యార్థులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ , పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి మెట్లు ఏర్పాటు చేయాలి



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌చౌక్‌లో గణతంత్ర దినోత్సవం రోజున అంబేద్కర్ విగ్రహానికి మెట్లు ఏర్పాటు చేయకుండా అవమాన పరిచారని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చిన్న రాములు అన్నారు. గాంధీచౌక్ లో గాంధీజీ పాత విగ్రహాన్ని తొలగించి కొత్తవిగ్రహాన్ని ఏర్పాటు చేసి తాత్కాలిక మెట్లు ఏర్పాటు చేశారని అంబేద్కర్ విగ్రహానికి ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ చౌక్ లో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని చెప్పిన మంత్రి కాంస్య విగ్రహంకు బదులుగా మామూలు విగ్రహం ప్రతిష్ఠించారని అన్నారు. అంబేద్కర్‌చౌక్ లో కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించి మెట్ల నిర్మాణం చేయించి ఐల్యాండ్ పార్కు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో మేమే కాసే విగ్రహాన్ని సరైన సమయంలో సరైన చోట ప్రతిష్ఠిస్తామని పేర్కొన్నారు.

వైద్యుల సేవలు మరువలేనివి : చైర్‌పర్సన్ గాయత్రి



ఆత్మకూరు : వైద్యుల సేవలు మరువలేనివి అని చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో ఇతర ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన వైద్యులకు సన్మాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌తో పాటు పలువురు మాట్లాడారు. లక్ష్మణ్ పటేల్ ,విక్రమ్ సేవలను కొనియాడారు. ఎంపీ రామన్‌పాఠశాల అధినేత శ్రీధర్‌గౌడ్ మాట్లాడుతూ నేను మండల పరిషత్ అధ్యక్షులుగా ఉన్నప్పుడు లక్ష్మణ్ సార్ సేవలందించిన పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు కోటేశ్వర్ మాట్లాడుతూ సేవలో వైద్యసేవలకు వెలకట్టలేమని అన్నారు. అనంతరం శాలువా పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రవికుమార్, డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు, ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజకుమార్, స్టాఫ్ నర్సులు మేరీ సుశీల ,రమాదేవి, డా.శ్రీనివాస్ పౌడర్ ,రమాదేవి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, వైస్ చైర్పర్సన్ విజయభాస్కర్ రెడ్డి, గద్వాల శ్రీనివాసులు, రామకృష్ణ, వివిధ దినపత్రిక ప్రతినిధులు, ఎలక్ట్రానిక్ మీడియా వారు పాల్గొన్నారు.


ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా అధికారి వేణుగోపాల్



ఆత్మకూరు : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో జిల్లా అధికారి వేణుగోపాల్ అన్నారు. గురువారం పట్టణంలోని బీసీ కాలనీలో ఏర్పాటు చేసినసమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. భవన కార్మికు లకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నదని సహా కార్మికులు ప్రభుత్వం అందిస్తున్నదని ఈ సందర్భంగా వివరించారు. భవన నిర్మాణ కార్మికులు తమ హక్కుల గురించి తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఈదన్న, గుంటూరు కృష్ణయ్య, కావలి వెంకటయ్య, దేవన్న, వడ్డె వెంకటన్న, వుల్లి శివ, కుమ్మరి చంద్రన్న, శివ, గణేష్, మేస్త్రీల సంఘ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
శుక్రవారం 27 జనవరి 2023



డివైడర్ పనులు నాణ్యతగా త్వరగా పూర్తి చేయాలి

నవ తెలంగాణ- కొల్లాపూర్

కొల్లాపూర్ పట్టణంలో ప్రధాన రహదారి మధ్యలో నూతనం గా నిర్మిస్తున్న డివైడర్ల ఎత్తు పెంపు పనులను కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మా ట్లాడుతూ.. డివైడర్ నిర్మాణ పనులను నాణ్యతగా త్వరగా పూర్తి చేయాలని, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీరం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని విశ్వశాంతి వెల్ఫేర్ వృధాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మహిళలకు ఆయన నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.

పోలీస్ శాఖలో రాందేవ్ రెడ్డికి ఉత్తమ అవార్డు

- సేవా పథకానికి ఎంపిక
- హర్షం వ్యక్తం చేసిన చెన్నపురావుపల్లి ప్రజలు

నవతెలంగాణ- ప్రాంతీయప్రతినిధి మహబూబ్‌నగర్



ఆయనది అతి సామాన్య రైతు కుటుంబం. ప్రజలకు రక్షణ కల్పించాలని ఆలోచనతో ఆయన పోలీస్ శాఖలో చేరాడు. పట్టు దలతో అంచలంచెలుగా ఎదిగి నిఘా విభాగంలో ప్రస్తుతం సీఐగా పనిచేస్తున్నారు. అతనే నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మం డలం చెన్నప్పరావుపల్లికి చెందిన రాందేవ్‌రెడ్డి. వీరి నాన్నకు ముగ్గురు సంతానం కాగా ఇతను మొదటివాడు. రెండో వ్యక్తి విష్ణువర్ధన్ రెడ్డి కాగా ఒక చెల్లెలు ఉన్నారు. అత్యున్నత భావాలు కలిగిన రాందేవ్‌దేరెడ్డి హైదరా బాదులోని నిఘా విభాగంలో పనిచేస్తున్నారు. ఇతనికి ఇద్దరు కూతుళ్లు భార్య ఉన్నారు. జనవరి 26 గురువారం రాష్ట్రపతి చేతుల మీదగా ఉత్తమ అవార్డు అందుకోవడంపై సొంత గ్రామస్తులు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోలీస్‌శాఖలో ఎంతోకాలంగా పనిచేస్తూ ప్రజలకు చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించి నడింపల్లి రాందేవ్ రెడ్డి కి ఉత్తమ సేవా పథకాలు అందించడంతో చిన్నపురావు పల్లి గ్రామ ప్రజలు బంధువులు అభినందిస్తున్నారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు..

- పల్లకి సేవలో పబ్బతి ఆంజనేయస్వామి..



నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సాలు ఆరురోజులుగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం అర్చనలు, అభిషేకాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలతో పాటు.. ఆంజనేయ స్వామి వారికి రాత్రి పల్లకి సేవ, భజన మండలి ఆధ్వర్యంలో భజనలు కీర్తనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాస్ రెడ్డి, దేవాలయ పాలక మండలి సభ్యులు, అర్చకులు, శివ స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట ఎంపీడీవోకు ఉత్తమ పురస్కారం



తిమ్మాజీపేట: ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తిమ్మాజిపేట ఎంపీడీవో కరుణశ్రీ ఉత్తమ సేవ పురస్కారం వరించింది. గణతంత్ర దినోత్సవంలో భాగంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్, కలెక్టర్ పి ఉదయ్ కుమార్, చేతులమీదుగా ఎంపీడీవో కరుణశ్రీకి అవార్డును అందజేశారు. మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి మంచి అధికారిగా గుర్తింపు పొందారు. వారి సేవలను గుర్తించిన ఉన్నతాధికారులు ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారని, ఇందులో భాగంగానే అవారును అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర స్వామి ఏఈవో సంతోష, ఇంజనీరింగ్ కన్సల్టెంట్గా పనిచేస్తున్న తయ్యబ్‌లు ఉత్తమ సేవా గాను అవార్డులు ప్రశంస పత్రాలు అందుకున్నారు.

ఆర్డీవోకు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్‌లో ఏర్పాటుచేసిన గణతంత్ర వేడుకల్లో జిల్లాల్లో ఉత్తమ సేవలు కనబరిచి ప్రతిభగల వారిని ఉత్తమ సేవ పురస్కారాలతో సత్కరించా రు. ఇందులో భాగంగా శాఖ పరం గా గుర్తించి రెవెన్యూ శాఖలో ఆర్డీవోగా విధులు నిర్వర్తిస్తున్న ఆర్ పాండు నా యక్‌కు జిల్లాస్థాయి సేవా, ప్రతిభ పురస్కారాన్ని కలెక్టర్ పి ఉదయ్‌కుమార్, ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అందజేశారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడంతో ఆర్డీవో పాండునాయక్‌ను జెడ్పీ చైర్ పర్సన్ శాం తకుమారి, ఎస్పీమనోహర్, అదనపు కలెక్టర్లు మను చౌదరి అభినందించారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు నివాళి

ఊరుకొండ : మండల కేంద్రంలోని కల్వకుర్తి - జడ్చర్ల ప్రధాన రహదారిపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సముచిత గౌరవం దక్కాలని ఊరుకొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గువ్వ వరప్రసాద్, ఫొటో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు అలీం పూలమాలలతో సత్కరించి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షుడు అబ్దుల్‌జబ్బార్, ఉపాధ్యక్షుడు జంగయ్య, సభ్యులుసందీప్, గుమ్మడయ్యభాస్కర్, ఫొటోగ్రాఫర్స్ యూనియన్ నాయకులు సిద్దు, శ్రీకాంత్, రఘు పాల్గొన్నారు.

అభయుడి సన్నిధిలో పీసీసీ ఉపాధ్యక్షులు ..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం పీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ డాక్టర్ మల్లురవి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుడుముల తిరుపతిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, అయ్యుబ్ పాషా, శేఖర్‌గౌడ్, శ్రీనివాసులు, నర్సిరెడ్డి, వెంకటయ్య గౌడ్, గోపి నాయక్, వీరస్వామి, దార బంగారయ్య, దయాకర్, కంఠం విజయుడు, అషు, యాదయ్య, కృష్ణయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నుల పంపిణీ

నవతెలంగాణ -అచ్చంపేట రూరల్

అమ్రాబాద్ మండలంలోని తిరుమలాపురంలో గురువారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పలకలు నోట్‌బుక్స్‌లు అందించినట్లు శ్రీజ ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ వ్యవస్థాపకులు చారకొండ సత్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలకు తన వంతుగా విద్యార్థులకు విద్యపై మక్కువ పెరిగేలా వారిని ప్రోత్సహించే విధంగా విద్యార్థులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు, అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మనోహర్, అశోక్,బ్రహ్మం, సురేష్,నిరంజన్, విజయ్, తిరుపతి పాల్గొన్నారు.

రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి బీఆర్ఎస్ లక్ష్యం

నవ తెలంగాణ -పెద్దకొత్తపల్లి

తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి లక్ష్యంగా టీఆర్ఎస్ పనిచేస్తుందని జెడ్పీచైర్ పర్సన్ శాంతా కుమారి రవీందర్, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్ష వర్ధన్ రెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం గోదాం నిర్మాణానికి జెడ్పీచైర్పర్సన్ శాంతకుమారిరవీందర్, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే పరమావధిగా సీఎం కేసీఆర్ సారాద్యంలో బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని, అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గణేష్ రావు, టీఆర్ఎస్ సీనియర్ నాయ కులు విష్ణువర్ధన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు, హర్ష అన్న యువ సేన తాలూకా నాయకులు రవి నాయక్, టీఆర్ఎస్ పార్టీ నాయ కులు మేకల చంద్రయ్య, జక్కుల నరసిం





కందనూలులో..

నవతెలంగాణ -కందనూలు

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ ముఖ్యఅతిథిగాపాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉదయం 9గంటలకు ఎస్పీ కె మనోహర్‌తోకలిసి జాతీయ పతాకవిష్కరణ గావించిన కలెక్టర్‌పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏర్పాటుచేసిన వేదిక నుంచి జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ బంగారు తెలంగాణ దిశగా బలమైన అడుగులు వేస్తోందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ను వివరించారు. షెడ్యూలు కులాల అభివృద్ధికి దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం దళితబంధు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పైలట్ ప్రాజెక్టు కింద చారగొండ మండలాన్ని ఎంచుకొని మండలంలోని ప్రతి దళితులకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. దీంతోపాటు జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుండి వంద కుటుంబాలకు దళితబంధు పథకం అందించినట్లు తెలిపారు. జిల్లాలో ధరణి పోర్టల్ ద్వారా 49,336 పెండింగ్ దరఖాస్తులకు గాను 41,432 దరఖాస్తులు పరిష్కరించినట్లు తెలిపారు. జిల్లాలో రైతుబంధు కింద 2.88 లక్షలమంది రైతులకు రూ. 3195 కోట్లు వారి ఖాతాలో జమచేసినట్లు తెలిపారు. జిల్లాలో పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో శాంతి భద్రతలు కాపాడటంలో పోలీస్ శాఖ చేస్తున్న కృషిని కలెక్టర్ అభినందించారు. అంతకుముందు జిల్లాకు సంబం ధించిన స్వతంత్ర సమరయోధురాలు అంబటి నిలావతిని కలెక్టర్ సత్కరించారు. అనంతరం ఆయా శాఖల్లో విశేషంగా కృషి చేసి జిలా అభి వృద్ధిలో పా లుపంచు కున్న అధికారులు, సిబ్బందికి ఎస్పీ కె మనోహర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జెడ్పీచైర్‌పర్సన్ శాంతికుమారితో కలిసి ప్రశంసాపత్రాలను అందజేశారు. అదేవిధంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఘనంగా గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా కార్యాలయ ఆవరణలో డీఈవో గోవిందరాజులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభ్యున్నతి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కె. మనోహర్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జెడ్పీచైర్ పర్సన్ శాంతికుమారి, ఆదనపు కలెక్టర్ మనుచౌదరి, ఆదనవు కలెక్టర్ మోతిలాల్, జిల్లా అధికారులు,గణాంక అధికారి ఈశ్వరప్ప, ఏసీ రాజశేఖర్ రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సుజాత, సెక్టోరియల్ అధికారులు వెంకటయ్య సూర్యచైతన్య, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగరాజ్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ ప్రసాద్‌గౌడ్, టీచర్ వెంకటేశ్వర్లుశెట్టి, సీనియర్ అసిస్టెంట్లు రవి యాదవ్, శ్రీనివాసచారి, నరసింహ, అశోక్, సందీప్, రఘు, శ్రీకాంత్, ఆంజి, హసన్, బాలాజీ గౌడ్ పాల్గొన్నారు.

వెల్దండ: మండలంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో 74 వ గణతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని వాడవాడలో మువన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ చంద్రశేఖర్, పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్, సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రావు, వెల్దండ పంచాయతీ వద్ద సర్పంచ్ భూపతిరెడ్డి, రిక్రియేషన్ క్లబ్ వద్ద క్లబ్ చైర్మన్ సంజీవ్ యాదవ్ , పశువైద్యశాలలో డాక్టర్ శ్యాంసుందర్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో మంజుల, గిరిజన భవన్ వద్ద గిరిజన సంఘం అధ్యక్షుడు పంతుల నాయక్ , యువజన సంఘాల ఆధ్వర్యంలో, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాచుర్ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గున్నెల శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని వివిధ గ్రామపంచాయతీ ప్రభుత్వప్రైవేట్ కార్యాలయాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. భారతదేశ దిక్సూచి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చినరోజూ అని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్తీక్‌కుమార్, ఎంపీడీవోగంగమోహన్, అంబేద్కర్ యువజన సంఘంనాయకులు, వివిధ పంచాయతీ, సర్పంచ్లు, వార్డుమెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దామోదర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామయ్య జాతీయ జెండాను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని దానికి ప్రజా ప్రతినిధులు, మండల యువకులందరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సువర్ణమ్మ, జెడ్పీటీసీ చిట్టెమ్మ, ఎంపీపీ ఉమామహేశ్వరి, జిల్లా కో-ఆప్షన్ మెంబర్ మతిన్, మాజీ ఎంపీపీ హనుమంతు, ఎంపీటీసీ సుమలతశేషు, రమణయాదవ్, సురేందర్‌గౌడ్, రామన్‌గౌడ్, మాలల చైతన్య సమితి తాలూకా అధ్యక్షుడు ఎర్రశ్రీను పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: గురువారం గణతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలిలోని యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు పాత్కుల శ్రీశైలం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్, కొంకి విజయ్‌కుమార్, ప్రభాకర్, మండల పుల్లయ్య, మంద వెంకటయ్య, పిల్లి వెంకటస్వామి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: ఎందరో మహానుభావులు త్యాగాలు చేసి సాధించి పెట్టిన స్వా తంత్ర్య ఫలాలు, తానుపడ్డ కష్టాలు అనుభవించిన అవమానాలు భారత దేశంలో ఏ ఒక్క వ్యక్తి పడకూడదని ఎంతో శ్రమించి అంబేద్కర్ రచిం చిన భారత రా జ్యాంగం ఫలాలు అందరికీ అందాలని ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రజలకు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో గురువారం ఉదయం ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

బిజినేపల్లి: మండలంలో గణతంత్ర్య ఉత్సవాలు ప్రభుత్వకార్యాలయంలో మండలంలో పంచాయతీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు పానుగంటి రామచందర్ అంబేద్కర్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన ప్రభుత్వ బాలికల పాఠశాలలో బహుమతులను ప్రధానం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్వహించిన ఆటలపోటీలలో గెలు పొందిన విద్యార్థులకు మాజీ సర్పంచ్ తిరుపతయ్య రూ. 10 వేల బహుమ తుల ను ప్రధా నం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్: పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జాతీయ జెండా ఎగరవేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సత్యం జాతీయ జెండా ఎగురవేశారు. విద్యుత్తు ఏడీఈ కార్యాలయంలో ఏడీ చంద్రశేఖరరావు ఏఈ కార్యాలయం పై శ్రీనివాస్ నాయక్ జాతీయ జెండా ఎగరవేశారు. పట్టణంలో ప్రజల భాగస్వామ్య సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వృద్ధుల అనాధ ఆశ్రమంపై స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎంపీపీ మనోహర జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం పై చైర్మన్ సత్యం జెండా ఆవిష్కరించారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాల్లో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు పాఠశాలలు గురుకులాలు స్వచ్ఛంద రక్షకభట మండల వ్యవసాయ శాఖ ఎంఈఓ బ్యాంక్ సింగిల్ విండో కార్యాలయాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కొమ్ము తబితా రాణి, ఎంపీపీ కొమ్ము మధు, ఎంపీడీవో చెన్నమ్మ, ఏవో సందీప్ కుమార్‌రెడ్డి , ఎంఈఓ చంద్రుడు నాయక్‌తోపాటు సింగిల్విండో చైర్మన్ ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల పాఠశాలల కరస్పాండెంట్ లు ప్రిన్సిపల్స్ నిర్వాహకులు ప్రధానోపాధ్యాయులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం వివిధ పాఠశాలల్లో కళాశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కోడేరు: మండలంలో ఘనంగా గణతంత్ర్య దినోత్సవ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వకార్యాలయాలు, విద్యాసంస్థలు, అధికారులు ప్రజాప్రతినిధులు జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద యాదవ జాగృతి సేన నాయకుడు శేఖర్ యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరించారు. ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డిరఘువర్ధన్‌రెడ్డి హాజరై అంబేద్కర్ రచించిన రాజ్యాంగం గురించి ఆయన మాట్లాడారు. ఈ కా ర్యక్రమంలో సర్పంచ్ వెంకటస్వామి, శ్రీశైలం, సీనియర్ జర్నలిస్ట్ లాలయ్య, పవన్‌రెడ్డి, ఆదిసోమనాథ్, సీపీఎం మండల కార్యదర్శి పి నరసింహ తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రాము ,సింగిల్ విండో కార్యాలయంలో శ్రీనివాస్ యాదవ్, కొత్తపేట సింగిల్ విండో కార్యాలయంలో కట్ట రాజేందర్ గౌడ్ ఉన్నత, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మదిలేటి ,ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ లో విద్యాధికారి చంద్రుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయకుమార్, అదేవిధంగా గంట్రావుపల్లి పంచాయతీలో సర్పంచ్ చిన్నయ్య, పెద్దకొత్తపల్లి ఆదేళ్లవెంకటేశ్వరరెడ్డి, వెన్నచర్లలో సర్పంచ్‌రాధాబాలస్వామి, ఆదిరాలలో సర్పంచ్ బాలమ్మకురుమయ్య, పెదకారుమాములలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, చిన్న కార్పములలో సర్పంచ్‌పెద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అదేవిధంగా పలు గ్రామాల్లో సర్పంచులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయజెండాను ఎగురవేశారు.

బాల్మూరు: గరువారం గణతంత్ర దినోత్సం సదర్భంగా మండలంతోపాటు ఆయా గ్రామాల్లో మండల ప్రజలు అధికారులు గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ కిష్ట్యా నాయక్, ఎంపీపీవేనేపల్లి అరుణ జెండాను ఆవిష్కరణ చేశారు. మండలం లోని అంగన్వాడీ కేంద్రాల వద్ద జయప్రద, భాగ్యమ్మ, శ్రీదేవి, ప్రాథమిక పాఠశాల వద్ద హెచ్ఎం ఇంద్రారెడ్డి, కొండనాగుల సర్పంచ్ రేవతి, డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ రామచంద్రం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

తిమ్మాజీపేట: భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతి ఏటా నిర్వహించుకోవాలని ప్రతి పౌరుడు రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ పిలుపునిచ్చారు. గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరిం చుకొని మండల కేంద్రంలోని టీఆర్ఎస్ కార్యాలయంతోపాటు తాసిల్దార్, ఎంపీడీవో, ఎంవో వెటర్నరీ, ఆరోగ్యకేంద్రం పోలీస్‌స్టేషన్, విద్యుత్ కార్యాలయం, సింగిల్ విండో, గ్రామ పంచాయతీ కా ర్యాలయం, గ్రంథాలయం, కాంగ్రెస్ ఆధ్వర్యంలో, కేజీబీవీ పాఠశాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, వైస్‌ఎంపీపీ శ్రీనివాసులు, జెడ్పీటీసీ దయాకర్ రెడ్డి, తాసిల్దార్ సరస్వతి ఎంపీడీవో కరుణశ్రీ, ఎంఈవో శ్రీనివాసులు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యురాలు లీలావతి, కో -ఆప్షన్ సభ్యుడు రజాక్, రైతు సమితి అధ్యక్షుడు వెంకటస్వామి, విండో వైస్‌చైర్మన్ రాందేవ్ రెడ్డి, డైరెక్టర్ హుస్సేన్, వివిధ పార్టీల నాయకులు స్వామి, ఇబ్రహీం, సలావుద్దీన్, నర్సిరెడ్డి, వహీద్ పాల్గొన్నారు.

ఊరుకొండ : మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, యువజన సంఘాల కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై లక్ష్మణ్ నాయక్, గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ రాజయ్య, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ బక్కరాధ జంగయ్య, మహిళ సమాఖ్య భవనం వద్ద మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు సుమతమ్మ, అంగన్వాడీ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్త అరుణమ్మ, నేతాజీ యువజన సంఘం వద్ద అధ్యక్షులు హరీష్, నేతాజీ చౌక్ వద్ద మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, శ్రీ వేంకట బాలరామయ్య పాఠశాల వద్ద పాఠశాల కరస్పాండెంట్ సామల బాలరాజు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు బాలయ్య, ఎమ్మార్సి భవనం వద్ద అఖిల్, దండోరా ఆధ్వర్యంలో అధ్యక్షుడు నరేష్, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ జాకిర్ అలీ, బస్టాండ్ ఆవరణలోని వివేకానందుడి విగ్రహం వద్ద ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కుడుముల తిరుపతిరెడ్డి, విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ అధికారులు, టిఆర్ఎస్ పార్టీ కార్యలయం వద్ద వీరారెడ్డిలు జాతీయ జెండా ఆవిష్కరణలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అరుణ్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీలు గోపాలగుప్త, లావణ్య అమరేశ్వర్ రెడ్డి, నాయకులు గిరినాయక్, బచ్చులకూర రమేష్, కొమ్ము శీను రాచకొండ గోపి, గ్రామ పెద్దలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతితులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- వంగూర్:
మండలంతోపాటు పోలీస్‌స్టేషన్‌లో, పంచాయతీలో, ప్రైవేట్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వాడ వాడలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనం తరం ఆటలపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బీమమ్మ తాసిల్దార్ రాజునాయక్, ఎంపీడీవోపవన్‌కుమార్, ఎస్సైసుగురి కురుమూర్తి భారతదేశ ది క్సూచి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చినరోజూ అని రాజ్యాంగాన్ని కాపా డుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అక్కి లావణ్య ఉప సర్పంచ్ నర్మదా ఎంపీటీసీ రమేష్ గౌడ్ సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి గణేష్ రావు ఆనంద్ రెడ్డి వివిధ శాఖల అధికారులు టిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



తెలకపల్లిలో..



కోడేరులో..



పెంట్లవెల్లిలో..



ఊరుకొండలో



తిమ్మాజీపేటలో..



అచ్చంపేట రూరల్‌లో..



బల్మూర్‌లో..



వెల్దండలో..



కల్వకుర్తి టౌన్‌లో..

జ్ఞానసరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలు

నవ తెలంగాణ : మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో గురువారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వసంత పంచమిని పురస్కరించుకొని మండలంతో పాటు తిమ్మాపురం, యాక్తాపురం ఎర్రవల్లి చౌరస్తా, షేక్‌పల్లి, జింకలపల్లి, ధర్మవరం, ఆర్‌గార్లపాడు, కోదండాపురం, కొండేరు, వేముల, పెద్దదిన్నె, వల్లూరు, షాబాద్ గ్రామాల నుంచి బీచుపల్లి పుణ్యక్షేత్రానికి చేరుకొని పవిత్ర కృష్ణా నదిలో పుణ్య స్నానాలు ఆచరించి అనంతరం శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. వివిధ గ్రామాల నుంచి సుమారు 200 మంది చిన్నారులు అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆలయ మేనేజర్ సురేందర్ రాజ్ తెలిపారు.

ఘనంగా జోగులాంబ బ్రహ్మోత్సవాలు



అలంపూర్: జోగులాంబ దేవి వర్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వసంత పంచమి రోజున సహస్ర ఘట్టాభిషేకం నిర్వహించారు. నిజరూప దర్శన కార్యక్రమానికి యాత్రికులు తెలుగు రాష్ట్రాల నుండే కాక ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో హాజరయ్యారు. జోగులాంబ సేవసమితి ఆధ్వర్యంలో కళాకారులు గ్రామ దేవతల వేషాధరణలో నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. అలంపూర్ పట్టణంతో పటు లింగనవాయి, బుక్కాపురం, సింగవరం, కాషాపురం గ్రామ మహిళలు కలశాలు తీసుకువచ్చి దేవికి సహస్రఘట్టభిషేకం చేశారు.

హాజరైన ప్రముఖులు..

వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన సహస్ర ఘట్టాభిషేకం, నిజరూప దర్శనంలో జిల్లా జడ్జి కనకదుర్గ, సీనియర్ సివిల్ జడ్జి గంటా కవిత, జూనియర్ సివిల్ జడ్జి కమలాపురం కవిత దర్శించుకుని పూజలు చేశారు. జెడ్పీచైర్‌పర్సన్‌సరితతిరుపతయ్య, ఎమ్మెల్యే అబ్రహం, మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమవెంకటేష్ తదితరులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు, ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్‌కుమార్, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు.



ఊరుకొండ ఎంపీడీవోకు ఉత్తమ అవార్డు

ఊరుకొండ : విధి నిర్వహణలో తమ బాధ్యతను సక్రమంగా నిర్వహిం చినందుకు గాను ఊరుకొండ ఎంపీడీవో ప్రభాకర్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. గురు వారం ఊరుకొండ మండల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్‌కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కలెక్టర్ ఉదయ్ కుమార్, ఎస్పీ మనోహర్, జడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్ గార్ల చేతుల మీదుగా ఎంపీడీఓ ప్రభాకర్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, మండల ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ప్రభుత్వం రైతును ఆదుకోవాలి: బీఎస్పీ

నవతెలంగాణ-అలంపూర్

మండల పరిధిలోని కోనేరులో రైతు చిన్నకృష్ణయ్యనాయుడు చెరుకు పంట బుధవారం రాత్రి ప్రమాదశత్తు దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది. రైతుకృష్ణయ్య చెప్పిన వివరాల ప్రకారం.. ఐదు ఎకరాల చెరుకు పంటసాగు చేయగా దాదాపు ఎకరాన్నర పంటకాలిపోయిందని, చేతికొచ్చిన పంట కాలిపోవడంతో దాదాపు రూ. లక్ష నష్టమైందని తెలిపారు. కాలిన పంటను బీఎస్పీ నాయకులు పరిశీలించి రైతును పరామర్శించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు మహేష్.. మాట్లాడుతూ రాత్రి పగలు కష్టపడి పండించిన పంట అగ్నికి ఆహుతి కావడం చాలా బాధకరమ న్నారు. ప్రభుత్వం రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉండవల్లి మండల అధ్యక్షుడు ప్రభుదాస్, నియోజకవర్గ ఇన్‌చార్జి కనకంబాబు, కోనేరు సెక్టార్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడి నియామకం

నవ తెలంగాణ- గట్టు

మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడిగా రామకృష్ణారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. నియామక పత్రాన్ని గురువారం ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్‌రెడ్డి అందజేశారు. మండల అధ్యక్షుడు నియమించడంపై హర్షంవ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యేకి, రైతు సమన్వయ సమితి రాష్ట్ర చైర్మన్ పల్లారాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ -ఊట్కూర్

మండల కేంద్రంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అబిమానుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కే ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ నూతన క్యాలెండర్ ఆయన ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొక్కు శంకర్, బషీర్, ఆజీం, శాంతప్ప, బలరాం, పాండు, నర్సింహులు, రమేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైకు సెట్ బహూకరణ

నవతెలంగాణ-ధరూర్

కేటీదొడ్డి మండలం చింతలకుంటలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు పూర్వ విద్యార్థి అయిన రాఘవేంద్రశెట్టి సౌజన్యంతో పాఠశాలకు మైకు వితరణ చేశారు. గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పూర్వపు విద్యార్థి రాఘవేంద్ర శెట్టి రూ. 25 వేల ఈ పరికరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆగస్టిన్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్, సర్పంచ్ సువర్ణమ్మ, ఉప సర్పంచ్ ఉలిగప్ప, గ్రామ పంచాయతీ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ గోవిందరెడ్డి, రఘు కుమార్‌శెట్టి పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

నవ తెలంగాణ -ఊట్కూర్

మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లిలో ట్రాక్టర్ల యజమాన్య ఆధ్వర్యంలో ఎస్సై రాములుకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ల యజమానులు మాట్లాడుతూ.. నాగిడిపల్లివాగు నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్నతాధికారులు ఆదేశాలమేరకు వాగు నుంచి ఇసుకను తరలించడానికి ఎస్సై సూచనలు పాటిస్తూ ఆయన సహకరించడంతో సన్మానం చేసినట్లు ట్రాక్టర్ల యజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ల యజమాన్యులు, గోవింద్‌గౌడ్, శేఖర్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, రాజుగౌడ్, అశోక్‌గౌడ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీపీ

నవతెలంగాణ -గట్టు

మండలంలోని ఎంపీపీ విజయ్‌కుమార్ చేతులమీదుగా హెచ్ఎన్9 టీవీ క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముందుగా మండల ప్రజలకు గణతంత్రదినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజల సమస్యలు తెలపడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని ప్రజలకు ప్రభుత్వానికి మీడియా వారిదిగా పనిచేస్తుందన్నారు. ప్రజలలో చైతన్యం నింపడంలో మీడియా అమోఘమైన పాత్ర పోషిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు అంగడి బసవరాజ్, పటేల్ మధుసూదన్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గోపాల్, హనుమన్న, గురన్న, మధు, ప్రవీణ్, గువ్వల నరసింహులు పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీల వితరణ

నవతెలంగాణ -వంగూరు

మండలంలోని వెలుమలపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువా రం గణతంత్ర దినోత్సవం సందర్భంగా రూ.54 వేలు విలువగల 18డెస్క్ బెంచీలను ఎంఈవో శంకర్‌నాయక్ చేతులమీదుగా దాతలు ఇప్పలపల్లి వీరన్న ఆర్టీసీ విశ్రాంతి డ్రైవర్ తండ్రి జ్ఞాపకార్థం వారి కుమారులైన బర్మని శివశంకర్, నాగలింగప్ప, నరేష్ పాఠశాలకు అందించారు. రూ.10వేల విలు వైన ప్రొజెక్టర్‌ను బహుకరించారు. సర్పంచ్ లింగమ్మ లింగయ్య, సింగిల్‌విండోడైరెక్టర్ రాజారంగారావు, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్‌దేవేందర్, ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య, ఉపాధ్యాయులు రాధిక పాల్గొన్నారు.

వంగూరు తహసీల్దార్‌కు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ -వంగూరు

విధి నిర్వహణలో తమ బాధ్యతను సక్రమంగా నిర్వహిం చినందుకు గాను వంగూరు తాసిల్దార్ రాజునాయక్ ఉత్తమ అవార్డు అందుకు న్నారు. మండల తాసిల్దార్ విధులు నిర్వహిస్తున్న రాజునాయక్‌కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కలెక్టర్ ఉదయ్‌కిరణ్, ఎస్పీమనోహర్, స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ పురస్కారం అందుకున్న సందర్భంగా మండలంలోని వివిధ శాఖల అధికారులు తన బంధువులు అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా

నవతెలంగాణ- ధరూర్

భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసులగౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎందరో త్యాగధనుల కృషితో మనకు రాజ్యాంగం సిద్ధించిందని తెలిపారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జిల్లా ఎస్పీ రంజాన్ రతన్‌కుమార్, జెడ్పీచైర్‌పర్సన్ సరిత, అదనపుకలెక్టర్ అపూర్వచౌహాన్, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, డాక్టర్ వీఎం అబ్రహంతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసి ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోరాములు, డీఎస్పీ రంగస్వామి, ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.

ఇటిక్యాల: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో గురువారం ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ స్నేహ, తహసిల్దార్ కార్యాలయంలోతాసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగోకారి, కోదండాపురం సీఐ కార్యాలయంలో సీఐ సూర్యనాయక్, పదో బెటాలియన్‌లో కమాండెంట్ రామ్ ప్రకాష్, ఎమ్మార్సీ భవనంలో ఎంఈవో రాజు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ రంగారెడ్డి, కస్తూర్బా గాంధీ పాఠశాల లో ప్రిన్సిపాల్, ఎర్రవల్లి గురుకుల పాఠశాలలో ప్రిన్సిపా ల్ రఘు నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో రాఘవ, జెడ్పీటీసీ హన్మంతురెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీ సీలు, ప్రధాన ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, అసిస్టెంట్ కమాండ్ అనిల్ శర్మ, ఆర్ఐలు రాజారావు, రాజేష్, శ్రీధర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

ఊట్కూర్: గణతంత్ర దినోత్సవం వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు ఆయా శాఖల అధికారులు పంచాయతీ వద్ద స్థానిక సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండలంలోని గ్రామాల్లో పంచాయతీ భవనం వద్ద స్థానిక ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆటపోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బంది ప్రజా ప్రతినిధులు, పంచాయతీ వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ధరూర్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని గగ్గల పల్లి ఉన్నతపాఠశాలలో ప్రధానో పాధ్యాయురాలు శ్రీమతి హరిప్రియ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. జర్మనీ దేశంలో ఉన్నత ఉద్యోగం చేస్తున్న గగ్గలపల్లి నివాసి శ్రీ సందని నాగరాజు రూ. 23వేల స్మార్ట్ టీవీని సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎస్ ఎంసీ చైర్మన్ రామస్వామి సమక్షంలోపాఠశాలప్రధానోపాధ్యాయులుకి అందజేశా రు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ రామస్వామి, ఉపాధ్యాయులు నాగరాజు, పరమేశ్వరప్రసాద్ పాల్గొన్నారు.

అయిజ : గణతంత్ర్య దినోత్సవ సందర్భంగా పట్టణంలోని గురువారం ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో గురువారం గణతంత్ర దినోత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో డీ లక్ష్మి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్, మహారాజ్, మండల ఇన్చార్జి లక్ష్మణ్, నక్కచంద్రశేఖర్, ఉదయ్ కుమార్, భాస్కర్‌మహారాజ్, నాగేంద్ర మహారాజు, శివమహారాజు పాల్గొన్నారు.

కృష్ణ: మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పూర్ణిమ పాటిల్, తాసిల్ ఆఫీసులో తాసిల్దార్ బి సురేష్, పోలీస్‌స్టేషన్ లో ఎస్సై



విజయ్‌భాస్కర్, ఆయా గ్రామాల్లో సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి పేద బడుగుబలహీన వర్గాలకు హక్కులు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు వై శివప్ప, రాధామహదేవ్, రేణుకమౌనేష్, జయలక్ష్మి తిప్పన్న, దేవేంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

ధరూర్: గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు బజార్ లోడింగ్ అన్ లోడింగ్ హమాలి అడ్డ వద్ద సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, జిల్లా నాయకులు ఉప్పేరు నర్సింహ, కే నర్సింహులు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు రఘుమజ్జిగ, ఆంజనేయులు, తిరుపతి, బాలు, రామకృష్ణ పాల్గొన్నారు.

గట్టు: మండలంలోని తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, విద్యుత్‌సబ్‌స్టేషన్, వ్యవసాయ కార్యాలయం, సంక్షేమగురుకుల పాఠశాల, కేజీబీవీ పాఠశాల, మహాత్మాగాంధీ విగ్రహం వద్ద జిల్లాపరిషత్ పాఠశాల, మండలంలోని ఉన్న పంచాయతీ కార్యాలయాలు మాచర్ల, బల్గేరావ్, మల్లంపల్లి, చాగదోన, మిట్టదొడ్డి తదితర గ్రామాల్లోని జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలోని జెడ్పీటీసీ బాసు శ్యామల హన్మంతు నాయుడు నాయుడు ఎంపీపీ విజయ్ కుమార్ ఎంపీడీవో చెన్నయ్య ఎస్సై పవన్ కుమార్ తాసిల్దార్ డాక్టర్ విద్యుత్ ఏఈ సర్పంచులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంపిటిసిలు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

ఇటిక్యాల : స్థానిక ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాలలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎర్రవల్లి ప్రధాన వీధుల్లో నిర్వహించిన ప్రభాత బేరీ ఆకట్టుకుంది. జాతీయ జెండాలు పట్టుకుని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ముందుకు సాగారు. అనంతరం పాఠశాలలో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం చదువులో మెరిట్ సాధించిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, సంధ్య, నందిని పాల్గొన్నారు.

అలంపూర్: మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి కమలాపురం కవిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సుభాన్‌నాయుడు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ మనోరమవెంకటేష్, మండలప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీబేగంగోకారి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైశ్రీహరి, జెడ్పీహెచ్ఎస్(హెచ్డబ్ల్యు)లో ఎంఈవో అశోక్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిధిలోని పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల నందు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా పట్టణంలోని మాంటిస్సోరిలో గణతంత్ర వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు జాతీయ నేతల వేశాధారణలో ఆకట్టుకున్నారు.

మిడ్జిల్: మండలంలోని గ్రామపంచాయతీ మంగళిగడ్డతాండ, లాక్యతాండ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేశ్, ఉపాధ్యయులు చెన్నయ్య, అంగన్‌వాడీ టీచర్స్ రంగమ్మ, మంజుల, చంద్రకళ, ఎంపీటీసీ రమేశ్, పంచాయతీ సెక్రటరీ,గ్రామస్తులు పాల్గొన్నారు.











సమగ్ర వ్య.కా.స చట్టం అమలు చేయాలి

నవతెలంగాణ -ఊట్కూర్

సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం అమలు చేయాలని ఏఐపీకేఎం ఎస్ జిల్లా నాయకులు కనకరాయుడు అన్నారు. గురువారం మండల పరిధిలో ని పెద్దపొర్లలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాలను అమలు చేయాలని ప్రగతిల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. 1977 నుండి దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం అమలు చేయాలని పోరాడుతున్న పాలకుల నిర్లక్ష్యంతో మన రాజ్యాంగం కల్పించిన కనీస హక్కులు పొందని అభాగ్య జీవులుగా కాలం తీస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు కనకరాయుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చిన్నబాలు, తిప్పయ్య పీవైఎల్ జిల్లా నాయకులు అంజప్ప, శివ, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసే టీఆర్ఎస్‌లో చేరికలు

-ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పలు పార్టీలకు చెందిన వారు టిఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆదిరాలలో గురువారం గ్రామ సర్పంచ్ బాలమ్మ కురుమయ్యలు, పలువురు వార్డు మెంబర్ల తో పాటు 150 మంది ఎమ్మెల్యేబీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించి టీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, సింగిల్ విండో అధ్యక్షుడు కట్టా రాజేందర్ గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి నాగరాజు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గణేష్ రావు మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, యువ నాయకులు రవి నాయక్, శేఖర్ రెడ్డి




,కర్నాకర్ రెడ్డి, గుజ్జల పరమేష్, జక్కుల నరసింహ, సత్యనారాయణ ఉన్నారు.

బడ్జెట్లో కేటాయించిన నిధులు ఖర్చు చేయాలి: కేవీపీఎస్

నవతెలంగాణ -కల్వకుర్తి

తెలంగాణ ప్రభుత్వం దళిత బంధు పథకం అమలు కోసం బడ్జెట్లో కేటాయించిన 17వేల కోట్ల రూపాయలను వెంటనే ఖర్చు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పరుశరాములు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దళిత బంధు నిధుల ఖర్చు కోసం ఈనెల 27న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 1500 మంది లబ్ధిదారులకు దళిత బంధు పథకం వర్తింప చేస్తామని చెప్పి ఆ తర్వాత 1000, 500



కుదించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది బడ్జెట్లో కేటాయించిన నిధులతో ప్రతి నియోజకవర్గంలో 1500 మంది లబ్ధిదారులకు దళిత బంధు పథకం వర్తింప చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కుల వివక్ష వ్యతిరేక పోరాటం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. నాగర్ కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దళిత బంధు దరఖాస్తులు ఆన్లైన్ లో స్వీకరించాలని, రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా నిజమైన లబ్ధిదారులకు ఈ పథకం వర్తింప చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు.

మండల రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడిగా నల్లబ్రోలు సురేష్ రెడ్డి

వెల్దండ : మండల రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడిగా నల్లబ్రోలు సురేష్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం రిక్రియేషన్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభ్యుల ఆమోదం మేరకు నూతన క్లబ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులుగా నల్లబ్రోలు సురేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శిగా ఉప్పు అంజనేయులు, సహాయ కార్యదర్శి పూరి శివ, క్రీడా కార్యదర్శి అమర్ నాథ్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శి మోహన్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి భరతయ్య,కార్యవర్గ సభ్యులు, వీరారెడ్డి శేఖర్, ఆంజనేయులు, రామకృష్ణ గౌడ్ శేఖర్ రెడ్డి ,ఆడిట్ కమిటీ సభ్యులు బచ్చు రామకృష్ణ,కృష్ణారెడ్డి, జైపాల్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గం సంవత్సరం పాటు అధికారంలో ఉంటుందనీ వారు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

విజేతలకు బహుమతుల అందజేత

తిమ్మాజిపేట : మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు గురువారం ప్రజాప్రతినిధులు బహుమతులు అందజేశారు. ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి ఛాంబర్ లో ముగ్గుల పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన మహిళలకు ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి జెడ్పిటిసి సభ్యులు దయాకర్ రెడ్డి అందజేశారు. బహుమతులు అందుకున్న మహిళలను ప్రజాప్రతినిధులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్, ఎంపీ ఓ బ్రహ్మచారి, మండల కోషన్స్ సభ్యుడు అబ్దుల్ రజాక్, ఎంపీటీసీ సభ్యురాలు లీలావతి, ఏపియం శ్రీహరి, మహిళా సంఘాల ప్రతినిధులు, సీసీలు తిరుపతమ్మ, మంగమ్మ యాదమ్మ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో కాడెద్దు మృత్యువాత

ఊరుకొండ : ఊరుకొండ మండల పరిధిలోని రాచాల పల్లి గ్రామంలో వ్యవసాయ పొలంలోని ట్రాన్స్ఫార్మర్ వద్ద అర్త్ వైర్ తగిలి కాడేద్దు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. బాధిత రైతు జల్ల ముసలయ్య పరిసర వ్యవసాయ పులుల రైతుల కథల ప్రకారం.. జల్ల ముసలయ్య వ్యవసాయ పొలంలో వ్యవసాయ పొలంలో మేత మేస్తూ ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైర్ కు తగిలి విద్యుత్ షాక్ కు గురి కావడంతో 60 వేల విలువచేసే కాడెద్దు మృతి చెందిందని బాధిత రైతు రోదిస్తూ తెలిపారు. వ్యవసాయానికి ఎల్లవేళలా అండగా ఉండే కాడేద్దు మృతిచెందడంతో తీవ్ర ఇబ్బంది ఏర్పడిందని.. ప్రభుత్వపరంగా తమన ఆదుకోవాలని బాధిత రైతు, పరిసర వ్యవసాయ కులాల రైతులు కోరారు.

చోరీకి గురైన బైక్ చెట్ల పొదల్లోలి

తిమ్మాజిపేట : తిమ్మాజిపేటలోని మద్యం దుకాణం ఎదురుగా చోరీకి గురైన బైక్ ఎట్టకేలకు గురువారం చెట్ల పొదల్లో ప్రత్యక్షమైంది. వివరాలు పోలీసులు తెలిపిన వివరాల మేరకు తిమ్మాజిపేట కు చెందిన శివ అనే వ్యక్తి బుధవారం రాత్రి తిమ్మాజిపేటలోని మద్యం దుకాణం ఎదుట మోటార్ సైకిల్ నిలిపివేసి సమీపంలో మద్యం సేవించేందుకు వెళ్లాడు. తిరిగి వచ్చి చూసుకోగా బైక్ కనిపించలేదు. తన బైక్ చోరీకి గురైందని గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తిమ్మాజీపేట నుండి ఇప్పలపల్లికి వెళ్లే రోడ్డు మార్గం సమీపంలోని చెట్లపొదల్లో బైకు కనిపించిన విషయాన్ని కొందరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి వెళ్లి పోలీసులు, ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తి వెళ్లి చూడగా బైకు ముందర భాగం టైరు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకు వెళ్లారు. ఒక టైరు చోరీకి గురైన బైక్ మాత్రం దొరకడంతో దొరికిందే చాలు దేవుడా అన్న పరిస్థితి బైక్ యజమానిలో కనిపించింది.